# Owing to prevailing security situation in Afghanistan all Afghan nationals henceforth must travel to India only on e-Visa

August 25, 2021

## ఆఫ్ఘనిస్థాన్‌లో ప్రస్తుతం నెలకొన్న భద్రతాపరమైన పరిస్థితుల కారణంగా భారత్‌కు వచ్చేందుకు ఆఫ్ఘన్ దేశస్థులందరికీ ఇ-వీసా తప్పనిసరి

ఆగస్ట్ 25, 2021

ఆఫ్ఘనిస్థాన్‌లో ప్రస్తుతం నెలకొన్న భద్రతాపరమైన పరిస్థితులు అలాగే ఇ-ఎమర్జెన్సీ ఎక్స్-ఎంఐఎస్‌సీ వీసాను ప్రవేశపెట్టడం ద్వారా వీసా ప్రక్రియను క్రమబద్ధీకరిస్తున్న కారణంగా, భారత్‌కు రావాలనుకుంటున్న ఆఫ్ఘన్ దేశస్థులందరూ తప్పనిసరిగా ఇ-వీసా ద్వారా మాత్రమే ప్రయాణించాలని నిర్ణయం తీసుకోబడింది.

ఆఫ్ఘన్ దేశస్థులకు సంబంధించిన కొంతమంది పాస్‌పోర్టులు గల్లంతయ్యాయన్న కొన్ని వార్తల దృష్ట్యా, ప్రస్తుతం భారత్‌లో లేని ఆఫ్ఘన్ జాతీయులందరికీ గతంలో జారీ చేసిన వీసాలు చెల్లుబాటు కాకుండా తక్షణం నిలిపివేయబడ్డాయి. భారత్‌కు రావాలనుకుంటున్న ఆఫ్ఘన్ దేశస్థులందరూ www.indianvisaonline.gov.in లో ఇ-వీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**న్యూఢిల్లీ**
**ఆగస్ట్ 25, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.